విశాలాంధ్ర గుంటూరు జిల్లా

టిఫిన్, రిక్షా బండి వితరణ

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలో 23వ వార్డుకి చెందిన కొంకా మార్తమ్మకు టిఫిన్ బండి, 28వ వార్డుకి చెందిన సిరంగి జాని అద్దె బండిపై వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సొంతంగా బండ్లని అందజే యాలని వారు నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకు న్నారు. దీంతో స్పందించిన నారా లోకేష్ వారిద్దరికి పార్టీ నాయకుల ద్వారా బండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, ఉపాధ్యక్షులు గోవాద దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహాప్రస్థానం అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని బొంగ రాల బీడు మహాప్ర స్థానం అభివృద్ధి కోసం రిటైర్డ్ రైల్వే మెయిల్ సర్వీసెస్ అధికారి పులివర్తి వెంకటేశ్వర్లు, వారి కుమారుడు, న్యాయవాది పులివర్తి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మహాప్రస్థాన సేవా సమితికి రూ.1,11,111లు చెక్కును రాయపాటి మిత్రమండలి ఫౌండర్ అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు, నాగార్జున సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ద్వారా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి యార్లగడ్డ అంకమ్మ చౌదరి, సభ్యులు కల్లూరి రమణయ్య, నిమ్మగడ్డ అంకమ్మ చౌదరి, జంగాలపల్లి పార్థసారథి, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-పెద కాకాని : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పిలుపుమేరకు నారా చంద్రబాబు నాయుడుపై ఎలాంటి కేసులు లేకుండా బయటకు రావాలని కోరుతూ పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వద్ద రైతుల ధర్నా

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఎదుట రైతులతో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివ శంకరరావు, రాజధాని రైతు సంఘం అధ్యకులు ఈశ్వర్ రెడ్డి, తాడేపల్లి మండల రైతు సంఘం కార్యదర్శి మోదుగుల శ్రీనివాస్ రెడ్డి, ఉండవల్లి గ్రామ రైతు సంఘం ఉపాధ్యక్షుడు పి.వీరాస్వామి హాజరయ్యారు. నాలుగు రోజుల నుంచి పంపింగ్ స్కీమ్‌కి కరెంటు రావడం లేదని రైతులు నిరసనకు దిగారు. 300 ఎకరం పొలం సాగుబడిలో ఉందని, మోటార్లు ఆడక పైరు ఎండిపోయే దశలో ఉందని అన్నారు. తక్షణమే అధికారులు పంపింగ్ స్కీమ్‌కి కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం 11 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఈశ్వర్ రెడ్డి, పి.వీరస్వామి, మోదుగుల శ్రీనివాసరెడ్డి, ఇస్సాకు, వేమా రామారావు, సందు పెద్ద బసవయ్యలతో పాటు 11 మందితో పోరాట కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గొప్ప నాయకుడు కాన్షీరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బాహుజనులకు రాజ్యాధికారం కోసం శ్రమించిన గొప్ప నాయకుడు కాన్షిరాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అన్నారు. కాన్షిరాం 18వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో అడుగుపె ట్టని నాలుగు వేల కులాలను ఏకం చేసి బహుజన నిర్మాణం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. నేటి రజకులు రాజ్యాధికారం సాధించేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నేటి సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఏసీ కళాశాల సమీపంలో ఉన్న అంబేద్కర్ భవన్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 జరిగే 'దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024' గుంటూరు జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని డీబీఆర్‌సీ గుంటూరు జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు డీబీఆ ర్‌సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ పాల్గొని రాష్ట్రంలో 23శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారు ఉన్నారని, దళిత, గిరిజనులు వివిధ సామాజిక, ఆర్థిక రంగాలలో ఎదుర్కొంటున్న సవాళ్ళు. సమాజంలోని మిగిలిన ప్రజలకు మధ్య అభివృద్ధిలో ఉన్న అంతరాలను గురించి చర్చించనున్నట్లు చెప్పారు. వివిధ ప్రజా సంఘాలు, దళిత, గిరిజన నాయకులు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని మ్యానిఫెస్టోకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నీరు విడుదల చేయాలి



విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల ఇరిగేషన్ కార్యాలయంలో సోమవారం పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌కు నీరు విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఇప్పటికే రైతులు పొలాలకు నీరుచాలక పంట కాలువపై ఇంజన్లు ఏర్పాటు చేసుకొని ఆయిల్ ఖర్చులు భరిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, మంగళగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మంగళగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, జాన్ బాబు, ఏఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

కవి బుర్రి కుమార్ రాజుకు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు : ఐఎస్ఓ అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిం చిన శత కవి సమ్మేళనంలో కవితా గానం చేసిన కవి బుర్రి కుమార్ రాజు, ఎస్ఎం సుభానిలను శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కొల్లి రమావతి, జి.ఈశ్వరీ భూషణం, పల్నాడు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శాంతా భాయ్, గుండాల రాకేష్‌లు శాలువా, ప్రశంశాపత్రం, మెమొంటోలతో సత్కరించారు.

CHANGE OF NAME

I, **GODAVARTI BALAJI** (Old Name), S/o. **GODAVARTHI PITCHAIAH**, R/o. D.No.12-7-256/A, Ganeswarao Street, 4th Lane, Kothapeta, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, have changed my name to **GODAVARTHI BALAJI**. Hereafter my name is known as **GODAVARTHI BALAJI**.

ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో జనరల్ బోగీలు పెంచాలి

- రైల్వే శాఖలో ఖాళీలు భర్తీ చేయాలి
- అధికారులకు ఏఐవైఎఫ్ వినతి

విశాలాంధ్ర-గుంటూరు : పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్ళల్లో జనరల్ బోగీలు పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు జంగాల చైతన్య, ఎస్కే వలి డిమాండ్ చేశారు. కరోనా సమయంలో రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్ళను పునఃప్రారంభించాలని కోరారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గుంటూరు రైల్వే స్టేషన్ అసిస్టెంట్ మేనేజర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కరణల పేరు తో లాభాలు వస్తున్న రైల్వేను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ చేస్తే ఉద్యోగాల సంఖ్య తగ్గడంతో పాటు టికెట్ ధరలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రైల్వే ప్రైవేటీకరణను నిలుపుదల చేయడంతో పాటు రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ప్రతి రోజు దేశంలో వివిధ ప్రాంతాలకు కోట్లాది మంది ప్రజలు రైళ్లలోనే ప్రయాణం చేస్తున్నారని, అయితే వీరిలో అధిక శాతం పేద, మధ్యతరగతి ప్రజలు ఉంటున్నారే విషయాన్ని గ్రహించాలన్నారు. కరోనా కారణంగా ప్యాసింజర్ రైళ్ళు నిలిపివేయడంతో.. పునఃప్రారంభం కాలేదని, కేవలం ఎక్స్‌ప్రెస్ రైళ్ళు తిరగడంతో ఎక్కువ రిజర్వేషన్ బోగీలు ఉన్నాయని, జనరల్ బోగీలు ప్రతి రైలుకు రెండు మాత్రమే ఉండటంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రయాణం చేయాలంటే వందే భారత్ రైలు టికెట్ ధరలు తగ్గించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియ దాసు, అరుణ్, గురుస్వామి, రాజా పాల్గొన్నారు.

తెనాలిలో: స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రైల్వే సూపరింటెండెంట్ రమణను కలిసి సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు కుంభ రవితేజ మాట్లాడుతూ కరోనా కారణంగా పాసింజర్ రైళ్లను నిలిపివేసి పునఃప్రారంభించకపోవడంతో సామాన్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎక్స్‌ప్రెస్ రైలులో కేవలం రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉండటం ద్వారా సామాన్యులు ఒకళ్ళపై ఒకళ్ళు నుంచొని ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే రైల్వే అధికారులు స్పందించి జనరల్ బోగీలను పెంచి వారి ప్రయాణం సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మద్దినేని కిరణ్ బాబు మాట్లాడుతూ వందే భారత్ ట్రైన్‌లో అన్ని వర్గాల ప్రజలు ప్రయాణించాలంటే తక్షణమే వాటి ధర లను తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వేకు లాభాలు వస్తున్నా సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థగానే రైల్వేను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఏఐవైఎఫ్ తెనాలి పట్టణ కార్యదర్శి రాజేష్ బిళ్ళ, నాయకులు గంజి గోపి, కోలా శేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గండు శివ, వివేక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు, పెన్షన్లు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదిన చెల్లించవలసిన జీతభత్యాలు, పెన్షన్‌లు నేటికి చెల్లించకపోవడం విచారకరమని, 10 శాతం మాత్రమే చెల్లించామని గొప్పలు చెప్పుకోవడం సహేతుకం కాదని, తక్షణమే చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు డిమాండ్ చేశారు. గుంటూరు ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుధీర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని కేజీబీవీల్లో పని చేయుచున్న బోధన, బోధనేతర సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని, అలాగే మండల కేంద్రాలలో పనిచేయుచున్న సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు, అకౌంటెంట్‌లు తదితరులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవుట వలన కాంట్రాక్టు ఉద్యోగులు వీధిన పడ్డారని అన్నారు. జీతాలు వెంటనే చెల్లించకపోతే ఛలో సెక్రటేరియట్‌కు పిలుపు ఇవ్వవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతి నెలా ఉద్యోగ, ఉపాధ్యాయులు తాము చెల్లించవలసిన ఈఎంఐలు, వైద్య ఖర్చులు, గృహనిర్వహణకు కావలసిన నిత్యావసర సరుకులు, పిల్లల ఫీజులు సకాలంలో చెల్లించకపోవుట వలన అపరాధ రుసుము చెల్లించవలసి వస్తుందని, ఆ బాధ్యత కూడా ప్రభుత్వమే చేపట్టవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వి.ప్రసాదరావు, సీనియర్ నాయకులు కె.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, వై.శ్యామ్ బాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూకు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం అవార్డు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీని సోమవారం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అసెస్‌మెంట్ నుంచి ప్రతినిధుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు అనేక సంవత్సరాలుగా కేంబ్రిడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షను విజయవంతంగా అందించినందుకు గాను కేఎల్ విశ్వవిద్యాలయం గెలుచుకున్న అవార్డును అందించడానికి వారు వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌కు వచ్చారని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తెలియజేసారు. కేఎల్ యూనివర్సిటీ ఎమర్జింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్ 2022-23గా అవార్డు పొందిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంబ్రిడ్జ్ అసెస్‌మెంట్ ప్రతినిధుల బృందం అవార్డు ధృవీకరణ పత్రాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావుకు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్‌లకు అందజేసి కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తాడికొండ : స్కూల్లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బీపీ, షుగర్, చర్మ వ్యాధులు, నరాలు, కండరాలు, చెవి, ముక్కు, కళ్ళు మొదలైన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అత్తోట దీప్తి మాట్లాడారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామ వాసులకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, ఈవోఆర్‌డీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ కె.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసులు రెడ్డి, తోకల నరసింహారావు, ఉండవల్లి నరసింహారావు, డాక్టర్లు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-తాడికొండ : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ రాజమండ్రి సెంట్రల్ జైలులో జైలు శిక్ష అనుభవిస్తున్న నారా చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కోరుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేస్తున్న నిరాహార దీక్ష సోమవారానికి 27వ రోజుకు చేరింది. రహదారికి ఇరువైపులా మోకాళ్ళపై నిల్చుని సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సోదరుడు పెదపరిమి నుంచి గుంటూరు వైపు కారులో వెళుతూ నిరసన తెలియజేస్తున్న మహిళల మీదకు కారు దూసుకురావడంతో అతనితో మహిళలు వాగ్వాదానికి దిగారు. ప్రమాదం జరిగితే ఏమి చేస్తారంటూ నిలదీశారు. నిరసనలో మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, వైవీ ఆంజనేయులు, టీడీపీ నాయకులు తలసల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, ఎడ్లపల్లి సాంబశివరావు, తాటి తులసీరామ్, నీలాల కృష్ణారావు, చిగురుపాటి అనుఫ్, సంకురు జానయ్య, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఫిర్యాదులు హేతుబద్ధంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై స్పందన కార్యక్రమంలో అందించే పిటీషన్లు పరిశీలించి సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు లలిత, వెంకట శివరామి రెడ్డి, గుంటూరు ఆర్డీవో ప్రభాకర రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 248 అర్జీలను స్వీకరించారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా నిలబడతాం...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగేవరకు తెలుగు ప్రజలను ఏకం చేసి యువత, విద్యార్థి లోకం అండగా నిలబడతామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ అన్నారు. చంద్రబాబు నాయుడుకి అండగా సంఘీభావం తెలుపుతూ సాయికృష్ణ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పోస్టుకార్డుల రూపంలో 'వుయ్ స్టాండ్ విత్ సీబీఎన్, యూ ఆర్ ద ఫ్యూచర్ ఆఫ్ ఏపీ' పేరుతో తెలుగుయువత విద్యార్థులు ప్రజల వద్ద వ్రాసి సేకరించిన ఉత్తరాలను సోమవారం స్థానిక లెక్టరేట్ ఎదుట పోస్టాఫీసు బాక్సులో వేశారు. సాయికృష్ణ మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పటు పడిన చంద్రబాబు నాయుడు లాంటి నేతకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తెలుగు ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారని అందుకే బాబుకు మద్దతుగా ఏ కార్యక్రమం ఇచ్చిన ప్రజలు ఆంక్షలను సైతం లెక్కచేయకుండా జనప్రవాహంలా ముందుకు వస్తున్నారన్నారు. బాబుతో నేను ఉద్యమం బాబు అను నేను అంటూ ప్రమాణస్వీకారం చేసే వరకు యావత్ యువజన విద్యార్థి లోకం కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నాగుల్ మీరా, గుత్తికొండ కిరణ్, నాగరాజు, షకూర్, మన్నెం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గున్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తమ వంతుగా కృషి చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజ కుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నాయకులు జాయింట్ కలెక్టర్‌ని కలవగా జర్నలిస్టుల సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డుల రెండో లిస్టును వెంటనే మంజూ రు చేయాలి. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. లోకల్ చానల్స్‌కు చిన్న పత్రికలకు అక్రిడేషన్లు మంజూరు చేయాలి పలు సమస్యలకు ఆమె సానుకూలంగా స్పందించారు. జేసిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ మీరా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూల్లగుర భక్తవత్సలరావు, ఐజేయూ సభ్యులు మార్కండేయులు, గిరిధర్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దార్శనికుడు కాన్షీరాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బడుగు బలహీన వర్గాల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం అనే నినాదంతో ప్రతి సామాన్యుడి గడప తట్టి వారిలో చైతన్యం నింపి సామాన్యులను సైతం చట్టసభలకు నడిపించిన గొప్ప దార్శనికుడు దాదాసాహెబ్ కాన్షిరాం అని ఏపీ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. కాన్షీరాం జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న కాన్షీరాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్సీరాం ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు కూడా ప్రత్యామ్నాయ రాజకీయ దిశగా అడుగులు వేయాలని అన్నారు. కార్యక్రమంలో తాడికొండ నరసింహారావు, ముప్పాన వెంకటేశ్వరరావు, కొల్లికొండ వెంకట సుబ్రమణ్యం, పిన్నబోయిన శ్రీనివాసరావు, కొల్లూరి హనుమంతరావు, తిరుపతిరావు, తురక శ్రీకాంత్, తుళ్ళూరి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. 'బాబుతో -నేను' పేరుతో మంగళగిరి నియోజకవర్గ టీడీపీ బీసీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి దీక్షలను ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర మహిళ కమీషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, రాష్ట్ర భట్రాజు సాధికార సమితి కన్వీనర్ ప్రత్తిగుడుపు ప్రసన్నాంజనేయరాజు, గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్షలో కూర్చున్న వారిలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మంగళగిరి రూరల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కఠారి అప్పారావు, రాష్ట్ర కృష్ణబలిజ సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం ద్వారానే రాజ్యాంగం పరిరక్షణ

విశాలాంధ్ర-గుంటూరు : ఆధునిక స్వతంత్ర భారత నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం దాని అనుబంధ వ్యవస్థల గురించి ప్రజల్లో చైతన్యం పెరగడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ పటిష్టంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో 'రాజ్యాంగ చర్చా వేదిక' ఆవిర్భావ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ మన్మధరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పౌరులకు సంబంధించి ప్రాథమిక హక్కులు, న్యాయం, అభివృద్ధి, పరిపాలన గురించి విశేషంగా చర్చించారన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచిన సామాన్య ప్రజలలో రాజ్యాంగం పట్ల నేటికీ పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం, ఓపీడీఆర్ వంటి సంస్థలు ప్రజాస్వామ్య హక్కుల కోసం కొంతవరకు కృషి చేయటానికి ప్రయత్నం చేశాయన్నారు. అన్ని సమస్యలకు కోర్టులే పరిష్కారం అన్న అపోహలను విడనాడాలని చెప్పారు. చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఎన్‌యూ విశ్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తాతా సేవ కుమార్, మేడా శ్రీనివాస్, అవధానుల హరి, పీఎస్ మూర్తి, నడింపల్లి కమలకాంత్, ఎంవీ రాజారామ్, ఎస్సార్ సంకు, కొండా శివరామిరెడ్డి, చెరుకూరి సత్యనారాయణ, జొన్నలగడ్డ రామారావు, కిలారి రాజన్ బాబు, పీవీ మల్లికార్జునరావు, వైవీఎస్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్య, హక్కుల కోసం ఫాతిమా కృషి

శాలాంధ్ర-దుగ్గిరాల : దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ వర్ధంతి సోమవారం మండల కేంద్రం దుగ్గిరాలలోని జెండా చెట్టు సెంటర్ వద్ద వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫాతిమా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ ఆనాటి అసమానతల సమాజంలో అడుగడుగునా వివక్ష ఎదు ర్కొంటూనే బాలిక విద్యకోసం, మహిళల హక్కుల కోసం ఫాతిమా షేక్ సావిత్రి బాయి పూలేతో కలసి ఎంతో కృషి చేసారన్నారు. 1848లో తన ఇంటినే మొదటి బాలిక పాఠశాలగా ఏర్పాటు చేశారన్నారు. ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేసారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022లో ఎనిమిదో తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో ఫాతిమా జీవిత చరిత్రను చేర్చి తగిన గౌరవం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖాసీం సాహెబ్, షేక్ రషీద్, పఠాన్ ఖాదర్, సయ్యద్ జలీల్, గాలాబ్ బేగ్, షేక్ బాజీ, షేక్ మస్తాన్ వలి, పెద్దేటి యోహన్, గురువిందపల్లి సుగుణరాజు, బులుసుపాటి యల్లేశ్వరావు, కాకా వెంకటేశ్వర్లు, బొద్దులూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వసంత దుర్గ శిష్య బృందానికి జ్ఞాపికలు అందజేత

విశాలాంధ్ర-తెనాలి : స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానము(కాణిపాకం) 2023- బ్రహ్మోత్సవముల సందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ కూచిపూడి నృత్య కళానికేతన్ (తెనాలి) నాట్య గురువు పెసర్లంక వసంత దుర్గ శిష్య బృందం చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులందరికీ దేవస్థానం ట్రస్ట్ బోర్డు వారు జ్ఞాపికలను అందజేశారు.

అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతే పరిశీలించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించి, కొన్ని విభాగాల అధికారులు ఫిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని, ప్రజలు తిరిగి మరలా ఫిర్యాదు రీ ఓపెన్ చేస్తున్నారని, సదరు అర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొన్నారు. స్పందనలో 55 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

అవగాహనతోనే మానసిక సమస్యలకు చెక్

'ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు'పై ప్రత్యేక కథనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో నిరక్షరాస్యత, అవగాహన రాహిత్యం, మూఢనమ్మకాలు వలన మానసిక రుగ్మతలు స్వేచ్ఛగా వ్యక్తపరచకుండా రహస్యంగానే ఉంచుతు న్నారు. నేడు చాలా మంది పిల్లలు, యువకులు మానసిక ఆరోగ్య సమ్యలతో బాధపడుతున్న వారు ఉన్నారు. కానీ ప్రతికూల భావన వలన మానసిక వైద్య చికిత్స పొందటానికి అవరోధం ఏర్పడుతుంది. ది నేషనల్ మెంటల్ హెల్త్ సర్వేలో 150 మిలినియన్ల భారతీయులు మానసిక వైద్య సహాయం అవసరమైన వారు ఉన్నారు. కానీ కేవలం 30 మిలియన్ల మంది మాత్రమే వైద్య చికిత్స పొందున్నారు. నేటి ఆధునిక జీవన శైలిలో మనిషి ఎదుర్కొంటున్న మానసికమైన సమస్యలు గురించి ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఐవీఎల్ సరసింహారావు మాటలలో తెలుసుకుందాం...

సాధారణ మానసిక వ్యాధులు : పరీక్షకు వెళ్ళే యువకులలో పరీక్ష ఎలా రాస్తామో అనే భయం... అత్యంత ఆప్తులు చనిపోయినప్పుడు లేదా ఆర్థికంగా తీవ్ర నష్టం వచ్చినప్పుడు దిగులు సాధారణం. కానీ మానసిక అనారోగ్యంతో ఉన్న వారిలో ఈ భయం, కృంగుబాటు ఎక్కువగా ఉంటాయి. తత్ఫలితంగా వీరు దైనందిన కార్యక్రమాలు నిర్వర్తించుకోలేరు. నిద్ర, ఆహార సమస్యలు తలెత్తుతాయి. వ్యక్తిగతమైన, వృత్తిపరమైన జీవనంలో ప్రభావితం చూపి ఇబ్బందులకు గురవుతారు.

తీవ్ర మానసిక వ్యాధులు : సాధారణ ప్రవర్తనకు పూర్తి భిన్నంగా ఆలోచనలు, ఉద్వేగం అసాధారణ రీతులలో వ్యక్తపరుస్తారు. మద్యం, మాదక ద్రవ్యాల అలవాటు వలన వచ్చే మానసిక సమస్యలు కూడా మానసిక అనారోగ్యంగా పరిగణించాలి. అదేవిధంగా పిల్లలలో, యువతలో, స్త్రీలలో, వృద్ధులలో కొన్ని మానసిక సమస్యలు ప్రత్యేకంగా ఉంటాయి.

అవగాహనా రాహిత్యం : ప్రవర్తన, ఆలోచనా రీతిలో, ఉద్వేగ ప్రదర్శనలో తేడా వచ్చినా మన కుటుం బంలో, సమాజంలో 'వీడు పిచ్చోడు రా' అని ముద్ర వేస్తారు. లేదా 'వీడిని పిచ్చాసుపత్రిలో పడెయ్యాలి' అని హేళనగా, బాధపడే విధంగా, అవమానకరమైన రీతిలో పదాలు వాడుతారు. దీంతో చాలామంది తమ మానసిక సమస్యలు గుప్తంగానే ఉంచుకుంటారు.

అశాస్త్రీయ చికిత్స విధానాలు : మానసిక అనారోగ్య లక్షణాలు కనపడగానే ఇంట్లో పెద్దలు సలహాలివ్వడం మొదలుపెడతారు. లేదా ఇరుగు పొరుగు వారు ఉచిత సలహాలు ఇస్తుంటారు. ఆ లక్షణాలు గాలి సంబంధమైనవని, లేదా చేతబడి చేశారని, పాదు తొక్కాడని చెప్పి, గుళ్ళు, మసీదులు, ప్రార్థనలు, భూత వైద్యాలు, తాయెత్తులు వంటివి ఆశ్రయించి కాలయాపన చేసి వ్యాధి తీవ్రమవ్వడానికి కారణమవుతారు. అవసరమైన వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం కూడా ముఖ్య కారణం. ప్రభుత్వం నడిపే మానసిక వైద్య సంస్థలు అతి తక్కువ. మానసిక వైద్యుల కొరత కారణంగా చికిత్స అందుబాటులో లేదు.

మానసిక వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : డాక్టర్ ఐవీఎల్ నరసింహారావు, ఇండియన్ సైకియాట్రి సొసైటీ ప్రెసిడెంట్



మన దేశంలో మానసిక ఆరోగ్యానికి..మానసిక వైద్యానికి ప్రభు త్వాలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రజలలో మానసిక వ్యాధితో బాధపడే వారి ఎడల వివ క్షత తగ్గుతుంది. వ్యక్తిగతంగా.. కుటుంబ పరంగా ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం బాగుంటే శారీరక ఆరోగ్యం బాగుంటుంది. వారిలో షుగర్, రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. మానసిక రోగులకు తగ్గట్టుగా మన దేశంలో మానసిక వైద్య నిపుణులు ఉండటం ఎంతైన అవసరం. అలాగే మానసిక రోగులకు అవగాహన కల్పించేం దుకు నెలలో ఒక రోజైన ప్రభుత్వాలు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలి. అవగాహనతోనే మానసిక రుగ్మత దూరమవుతుంది.

విశాలాంధ్ర

పల్నాడు జిల్లా

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ మెండు సత్యనారాయణ సోమవారం రూ.4 వేల విలువ చేసే కుర్చీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బీఎం సుభానీ మాట్లాడుతూ మెండు సత్యనారాయణ పాఠశాలకు సౌకర్యార్థం సైకిల్ స్టాండ్ నిర్మించారని, ప్రతి సంవత్సరం పదవతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాలకు ఆయన చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వై.సైదయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : న్యాయవాదులు సోమవారం తమ విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది కోట సాంబశివరావుపై అచ్చంపేట ఎస్ఐ మణికృష్ణ, రైటర్ సత్యరాజ్ అనుచిత వ్యాఖ్యలు, దాష్టీకం చేయటాన్ని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్ఐ చర్యలను ఖండిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు, న్యాయవాదిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, దౌర్జన్యానికి పాల్పడ్డ ఎస్ఐ, రైటర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బాధ్యులు మారురి లింగారెడ్డి, గుజ్జర్లపూడి మార్క్‌రావు, పూజల వెంకట కోటయ్య, నరిశెట్టి వేణుగోపాల్, జి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షిరాం వర్ధంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో కాన్షిరాం 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, రామస్వామి నాయకర్, ఛత్రపతి, అంబేద్కర్ ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపించిన గొప్ప నాయకుడన్నారు. ఒక ఓటు-ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేసిన గొప్ప బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిన మహోన్నత నాయకుడు అని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, బూర్సు శ్రీనివాసరావు, పెరుబోయిన ప్రకాష్, ఆళ్ల కనకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడులో సామాజిక ఆరోగ్య కేంద్రంలో 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య, తాళ్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ఎన్ఆర్ఐ నిర్వాహకులు మాగులూరి భానుప్రకాష్ సేవలు అద్భుతమని వారన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని గత మూడు సంవత్సరాల నుంచి అందించడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాద్, శేషగిరిరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ: ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి అనేకమందికి కంటి పరీక్షలు చేయించారు. ఈ శిబిరానికి శాంతిరాం మెడికల్ కాలేజ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు డా కే డేవిడ్, డా కే.దాస్. సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ సురభి జోసెఫ్, సెక్రటరీ బేతం గాబ్రియల్ మోజస్, ట్రెజరర్ నేలపట్ల శ్యామ్ వరప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కాల్వ సుందర రాజు, వైస్ సెక్రెటరీ పందుల న్యూటన్ ప్రసంగి, కమిటీ సభ్యులు మరియు సంఘ కాపరి రెవ. పత్రా ఫిలిప్, కల్వరి గ్లోరీ ప్రేయర్ టవర్ పాస్టర్ టి.ప్రభుదాస్ పాస్టర్ సురేష్ సంఘస్తులు ప్రజలు పాల్గొన్నారు.

ఆటల పోటీలకు గీతమ్స్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక లయోలా హైస్కూల్లో జరిగిన ఆటల పోటీలలో గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 ఖోఖో పోటీలకు ఎం.వెంకట అవినాష్ రెడ్డి, ఎం.సాయి చరణ్ రెడ్డి, సుమంత్, వి.అర్జున్ నాయక్, అండర్ 17 ఖో ఖో పోటీలకు ఎస్.ప్రమోద్, బి.వంశీ అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎల్.ఆనంద్ కుమార్ ఎంపికయ్యారని తెలి పారు. అండర్ 14 షటిల్ బ్యాడ్మింటన్‌లో బాల నందీశ్వర్ రెడ్డి అండర్ 17 షటిల్ బ్యాట్మింటన్‌లో ఎస్ హర్షిత్ ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ వేణి తెలియజేశారు. అభినందన సభలో గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పీఈటీలు సూర్య ప్రకాష్, సాల్మన్ రాజు, అంజిరెడ్డి, వీరాంజనేయులు, గోపి, పృధ్వి విద్యార్థులు పాల్గొన్నారు.

నాగూర్ బాషాకు 'గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్.నాగూర్ బాషా ప్రతిష్ఠాత్మకమైన 'గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్'అవార్డుకు ఎంపికైయ్యారు. దీంతో నగరంలోని ప్రముఖ డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జీజీహెచ్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో అనేక రకాల క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి ప్రముఖుల మన్ననలు పొందారు. అత్యంత ఖరీదైన, అతిక్లిష్టమైన శస్త్ర చికిత్సలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఈ నేపధ్యంలో డాక్టర్ నాగూర్ బాషా రానున్న రోజుల్లో మరిన్ని అత్యున్నత అవార్డులు అందుకోవాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ నెల 12వ తేదీన న్యూఢిల్లీలో ప్రముఖ క్రికెటర్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా డాక్టర్ నాగూర్ బాషా 'గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్'అవార్డు అందుకోనున్నట్లు కేర్ వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌస్ బాషా పేర్కొన్నారు.

ఆదాయ వనరులు పెంచుకోవాలి

విశాలాంధ్ర-యడ్లపాడు : గ్రామ పంచాయతీల నిధుల పెంపు నేపథ్యంలో స్థానిక ఆదాయ వనరులను పెంచుకోవాల్సిందిగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ టి.సూర్యకుమారి సూచించారు. సోమవారం మండలంలోని కొండవీడు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెంఘీగిస్ ఖాన్ పేట గ్రామపంచాయతీ, సచివాలయ రికార్డులను పరిశీలించారు. నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. స్వయం సాధికారత పెంచుకోవాల్సిందిగా ఇంటి పన్నులు, తదితర పన్నుల వసూళ్లు వేగవంతం చేయవలసిందిగా సూచించారు. కొండవీడు యూపీ పాఠశాలలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష వద్దకు వెళ్లి అక్కడ వైద్యులను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు. దాదాపు 400 మంది వరకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వివిధ రకాల పరీక్షలు, సలహాలు, సూచనలు పొందారు. సురక్ష కార్యక్రమ నిర్వహణకు ముందు జరిగిన ఇంటింటి సర్వేపై కమిషనర్ ప్రశ్నించి వివరాలను రాబట్టారు. కార్యక్రమంలో ఇద్దరు ఫ్యామిలీ ఫిజీషియన్లు, ఇద్దరు జనరల్ వైద్యులు, పిల్లల వైద్యులు, గైనకాలజిస్ట్ తదితరులు పాల్గొని తమ సేవలందించారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి బాధితులకు మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డీపీఓ ఎంవీ భాస్కర్ రెడ్డి, డ్వామా పీడీ జోసెఫ్, స్థానిక ఎంపీ డీవో వై.హనుమారెడ్డి, ఈఓఆర్డి వరూధిని, చెంఘీస్ ఖాన్ పేట వీఆర్వో రజిని పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఉత్తమ ప్రెసిడెంట్‌గా చెన్నకేశవరావు

విశాలాంధ్ర-మాచర్ల : వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావుకు ఉత్తమ క్లబ్ అధ్యక్షుడుగా అవా ర్డును అందుకున్నారు. ఆదివారం వినుకొండలో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్కాన్ వి204ఏ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తమ క్లబ్ ప్రెసిడెంట్‌గా పేరుగంటి చెన్నకేశవరావుకు జిల్లా గవర్నర్ ఖజ్జయం విజయలక్ష్మి క్యాబినెట్ సెక్రెటరీ సత్యనారాయణల చేతుల మీదుగా మెమెంటో, షీల్డ్ అందజేయటం సంతోషకరమని వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాచర్లలో జనవరి 2023 నుంచి నేటి వరకు ఓరుగంటి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సుమారు 100 సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. అభినందనలు తెలిపిన వారిలో జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, వాసవి క్లబ్ వనిత చెన్నకేశవ అధ్యక్షురాలు మేడా వెంకటలక్ష్మి, పందిరి నరసింహారావు, నేరెళ్ళ సుభాషిణి, కొప్పురావూరి నీరజ, ముప్పవరపు నాగార్జున, బచ్చు రాజ్ కుమార్, చుండూరు సత్యనారాయణ, పరిటాల ధనలక్ష్మి, నేరెళ్ళ నాగేశ్వరరావు, రమాదేవి, పద్య తదితరులున్నారు.

వైసీపీలోకి దొడ్లేరు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ముఖ్యమంత్రి జగనన్న హయాం లో పేదలకు జరుగుతున్న మంచి చూసి ప్రతిపక్షాల నాయకులు కూడా వైసీపీలో చేరుతున్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీ చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వ పనితీరుతోనే పార్టీలో చేరికలు పెరిగాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడానికి కృషి చేయాలని సూచించారు. వైసీపీలో చేరిన వారిలో సయ్యద్ సైదా, షేక్ మహిబుల్లా, షేక్ షరీఫున్, చిరుమా మిల్ల శ్యాంప్రసాద్, సయ్యద్ మాబుసుభాని, సయ్యద్ షరీఫ్ షేక్, గణపవరం బిబీ, షేక్ ముంతాజ్, షేక్ జాన్ బి, షేక్ కరిమున్, షేక్ హుస్సేన్ బి, గారపాటి ముంతాజ్, షేక్ జాన్ బీ, సయ్యద్ మహాబి, షేక్ చాన్ బి, నాగ శేషమ్మ, షేక్ చిన్న ఖాసిం సైదు(టీకారావు), షేక్ మస్తాన్ బి, షేక్ దరియావలి తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ నాయకులకు నోటీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన సీఎం కార్యాలయం ముట్టడి చేయాలని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తాడేపల్లిలో ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, మునగాల రామారావుకు సీఐ శేషగిరిరావు ముందస్తుగా నోటీసులు ఇచ్చారు.

బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కాన్షిరాం వర్ధంతి సందర్భంగా బహుజన మహాసేన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏసీ కళాశాల సమీపంలో ఉన్న కాన్షిరాం విగ్రహం వద్ద కాన్షిరాం వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య నగర్, శారదాకాలనీ, లాడ్జిసెంటర్ మీదుగా బహుజన మహాసేన జిల్లా కమిటీ, సిటీ కమిటీ నాయకులు ర్యాలీగా వెళ్ళి ఏసీ కళాశాల సమీపంలో ఉన్న కాన్షిరాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బహుజన మహాసేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు చింతా రాంప్రసాద్ మాట్లాడుతూ బహుజనులందరూ ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వర్ధన్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవితేజ, జిల్లా అధ్యక్షులు బొజ్జా నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్.సాధిక్, జిల్లా వక్ఫ్ కమిటీ మెంబర్ లక్కీ, పోగు వెంకటేశ్వర్లు, భాస్కర్, అమానుల్లా ఖాన్, సిటీ కమిటీ నాయకులు ఆరుమళ్ళ రాజకిషోర్, బిలాల్, మణికంఠ, మస్తాన్ వలి, షరీఫ్, ఆరాం షఫీ, ఖాదర్ తదితరులు ఉన్నారు.

యువతకు ఉపాధి లేకుండా చేశారు: కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం 29వ డివిజన్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, 30వ డివిజన్ అధ్యక్షులు కూరంగి శ్రీనివాస్, పేరం అనిత కుమారి, అడకా శ్రీనివాస్, మానుకొండ శివ ప్రసాద్ నేతృత్వంలో నల్లపాడు మెయిన్ రోడ్డు, శ్రీరామ్ నగర్ వద్ద టీడీపీ నేతలు, స్థానిక ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేసారు. కోవెలమూడి మాట్లాడతూ చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపు రెండు లక్షల పైన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి దాదాపు 85 వేల మంది విద్యార్థులకు ఉపాధి కల్పించారన్నారు. ఏనాడూ ఒక పెద్ద సంస్థను రాష్ట్రానికి తేలేని వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా బాబుని అరెస్టు చేశారని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, షాహిద్ బాబు, రఫీ, శివ, అమృత రావు, వినయ్, సాయి, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

షాపులు పెదలకే ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: ఎస్.ఎస్.పి కాలనీ గ్రౌండ్లో నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో పేదవాళ్లకు, చిరు వ్యాపారులకు, చేతి వృత్తిదారులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని నేడు స్పందనలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిటికి చిరు వ్యాపారులు, చేతివృత్తిదారులతో సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మున్సిపల్ ఆఫీస్ ముందున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను, మండల ఆఫీసు ముందున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రభుత్వ నిధులతోనే నిర్మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తక్కువ గుడ్‌విల్‌కు కేటాయించారని అన్నారు. దీనివలన పేద కుటుంబాల్లో ఇబ్బందులు లేకుండా వారి స్థోమతను బట్టి వివిధ వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. వినుకొండ పట్టణం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి యువకులు డిగ్రీలు చదివి ఉద్యోగాలు లేక చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆటోలు తోలుకుంటూ చేతివృత్తులు చేసుకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. చాలీచాలని కూలీలతో పిల్లల్ని మంచి చదువులు చదివించాలన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్ఎస్పిలో కడుతున్నటువంటి షాపింగ్ కాంప్లెక్సులో షాపులను తక్కువ గుడ్‌విల్‌కి అందించి వారిని ఆదుకోవాలని కోరారు. అధికారులు పేదవాళ్ల అభివృద్ధికి తోడ్పడాలని కార్పొరేట్లకు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, చిరు వ్యాపారులు ఎస్.కె మస్తాన్ వలి, ఎస్.కె ఖాసిం, ఎస్.కె నాగూర్ వలి, పి.ఆంజనేయులు, నాగేశ్వరరావు, రమణ, మల్లికార్జున, సాంబయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అవినీతిని ఇంటింటికి తీసుకెళ్తాం...

విశాలాంధ్ర-వినుకొండ: అవినీతి వైసిపి ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో మేము సైతం అంటూ సేవలపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు వినుకొండలో 26వ రోజు కొనసాగాయి. దీక్షలను ప్రారంభించిన జీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీ రాజ్యం సాగుతుందని, విశాఖపట్నంలో 45 వేల కోట్ల విలువ చేసే భూములను జగన్ రెడ్డి దోచుకుందని విమర్శించారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన జగన్ రెడ్డి నీతికి నిజాయితీకి నిలువుటద్దమైన చంద్రబాబు నాయుడుపై అవినీతి మరకలు అంటించేందుకు తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేయించారని దుయ్యబట్టారు. నాలుగున్నరేళ్ల వైసీపీ అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయనున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఎత్తివేసేంతవరకు టిడిపి శ్రేణులు పోరాటం సాగిస్తూ అండగా నిలుస్తుందని అన్నారు. అరాచక వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గం పరిశీలికలు మానుకొండ శివప్రసాద్ దీక్ష చేస్తున్న శావల్యపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో టీడీపి నాయకులు గోరంట్ల హనుమంతరావు, గద్దె వీర మస్తాన్రావు, గడిపూడి విశ్వనాథం, అమృతపూడి కోటయ్య, మల్లాపరపు రవికుమార్, జుంజు యోహాను, సాదినేని కృష్ణ, బొల్లా పేరయ్య, ధన్నవరపు శ్రీనివాసరావు, ఇండ్ల ప్రసాదు, శావలాపురం కోటయ్య పాల్గొన్నారు.

విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి సహకరిస్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ టాక్స్ జీఎస్టీ శాఖలలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి తాను అన్ని విధాల సహకరిస్తానని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. జీఎస్టీ కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డిని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గం సోమవారం గుంటూరు కన్నవారితోటలోని జీఎస్టీ హెడ్ క్వార్టర్స్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. సమస్య ఏదైనా మా దృష్టికి తీసుకొస్తే పెన్షన్ అదాలత్‌తో సంబంధం లేకుండా పరిష్కరిస్తానని తెలిపారు. పెన్షన్ అనేది ఉద్యోగుల రాజ్యాంగబద్ధమైన హక్కు అని, పెన్షనర్లు కోరిన వెంటనే గుర్తింపు కార్డులు పలు సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం కమిషనర్‌ను సంఘ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.వివేకానంద, గద్దె తిలక్, సీతారమయ్య, పీవీ సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, సాంబ్రాజ్యం తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు చేయూత

విశాలాంధ్ర-తాడేపల్లి : బతికినప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా తన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహం గొప్పతనాన్ని చాటుకున్నారు ఆ యువకులు. 15 ఏళ్ల వయసులో పెనుమాక వందేమాతరం జడ్పీ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 15 ఏళ్ల తర్వాత అందరూ కలిసి రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు వెళ్లిన తన స్నేహితుడిని స్మరించుకొని కుటుంబానికి చేయూతనివ్వటంతో పాటు.. మేమున్నాం అనే భరోసానిచ్చారు. వివరాల్లోకి వెళితే 2007-08 పెనుమాక వందేమాతరం జడ్పీ హైస్కూల్ బ్యాచ్‌కు చెందిన షేక్ ఖాసిం అనే విద్యార్థి గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కన్నుమూశాడు. స్నేహితుని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న ఆ బ్యాచ్ విద్యార్థులు వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకరికొకరు సమాచారాన్ని చేరవేసుకున్నారు. మొత్తం రూ.65 వేల నగదును సేకరించారు. ఆ మొత్తాన్ని ఆదివారం పెనుమాకలోని ఖాసిం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఏ ఇబ్బంది వచ్చినా తమను సంప్రదించాలని, మీ కుమారుడు లేకపోయినా మేమంతా మీ వెంట ఉన్నామని ఆ బ్యాచ్ విద్యార్థులు ఖాసిం తల్లిదండ్రులకు ధైర్యాన్ని నింపారు. తన స్నేహితునితో కలిసి చదువుకున్న జ్ఞాపకాలను తలచుకుంటూ జడ్పీ హైస్కూల్‌లో కొద్దిసేపు గడిపారు. తమ బ్యాచ్ విద్యార్థుల్లో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా, తమ వంతు సాయం అందించడంలో ముందుంటామని ఆ బ్యాచ్ విద్యార్థులు తెలిపారు. మా మధ్య లేని మా మిత్రుడు ఖాసిం కుటుంబానికి చేసిన సహాయం తమకు ఎంతగానో ఆనందాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. స్నేహితుడు ఆపదలో ఉన్నప్పుడు మనకెందుకులే అని ముఖం చాటేసే వారు ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో స్నేహితుడు చనిపోయి ఆరు నెలలు గడిచినా కుటుంబం ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని ముందుకు వచ్చి అండగా నిలిచిన ఈ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో చనిపోయాక కూడా ప్రశాంతత లేదు

విశాలాంధ్ర-గుంటూరు : తమ అవినీతి, అరాచకాలు, దోపిడీలు, దాష్టీకాలు, భూ కబ్జాలతో పరిపాలనను గాలికిదిలేసి నాలుగున్నరేళుగా ప్రజలకు బతికుండగానే నరకం చూపిస్తున్న వైసీపీ నేతలు చనిపోయాక కూడా ప్రశాంతత లేకుండా చేస్తున్నారని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి పాతగుంటూరు శ్మశానవాటికను పరిశీలించారు. తొమ్మిదిన్నరేళ్ల ముస్తఫా అసమర్థ పాలనకు ప్రత్యక్ష నిదర్శనంగా పాతగుంటూరు హిందూ స్మశానవాటిక నిలుస్తుందంటూ విమర్శించారు. నటనలో కమల్ హాసన్‌ని మించిపోయిన ఆయన ప్రజలు ఎమ్మెల్యేగా రెండుసార్లు అవకాశం ఇచ్చినా అభివృద్ధిని గడప కూడా దాటించలేకపోయాడని ఎద్దేవాచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు, నగరపాలక సంస్థ పాలకమండలి ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా పవిత్రమైన శ్మశాన వాటికను బాగుచేయించటం మాత్రం చేతకాలేదని పాలకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సుమారు లక్షన్నర మందికి సంబంధించి ఉన్న ఒకే ఒక్క శ్మశాన వాటికలో అధోగతిలో ఉన్న సదుపాయాలను, దుస్థితిని చూస్తుంటే ఈ ప్రాంతంలో ఎందుకు చనిపోయామా అని అనుకుంటామన్నారు. చనిపోయిన వారి అస్థికలు పెట్టుకోవటానికి కూడా సరైన సదుపాయాలు లేకపోవడం అత్యంత సిగ్గుచేటన్నారు. స్మశానానికి వచ్చిన వాళ్ళు స్నానం చేసేందుకు కూడా నీళ్ల సదుపాయం లేకపోవటం, అక్కడున్న బావిలో నీటు కనీసం కాళ్ళు కడుక్కోవటానికి కూడా పనికిరాని అపరిశుభ్రంగా ఉండటం చూస్తుంటే హిందూ శ్మశాన వాటికలపై వైసీపీ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన స్మశానవాటికను అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్దఎత్తున జనసేన ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరి, యడ్ల నాగమల్లేశ్వరరావు, చింతా రాజు, కటకంశెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల చెంతకే వైద్యం

విశాలాంధ్ర-దుర్గి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల చెంతకే వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని అడిగొప్పల సచివాలయం-1 వద్ద సోమవారం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అమలును క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బందితో మాట్లాడుతూ పథక అమలులో ఏమైనా సమస్యలు ఉన్నాయా, రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు పొందుతున్న పలువురు రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ కె.సమతావాణి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని, గ్రామ స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సురక్ష క్యాంపులో నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ జి.రమేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు ఆరోగ్య వరప్రాధాయన్నారు. ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్, స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ నాగూరుబి, హుస్సేన్, ఈవోపీఆర్డీ గుప్తా, సెక్రటరీ హాఫీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వేల్పూరు విద్యార్థులు

విశాలాంధ్ర-శావల్యాపురం : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలలో వేల్పూరు జడ్పీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం మహబూబ్ సుభానీ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ కడప జిల్లా మైదుకూరులో సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల వాలీబాల్ చాంపియన్ షిప్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థిని తుర్లపాటి సాయిసుష్మ పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ద్వితీయస్థానంలో నిలిచిందని తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గం కొమెరపూడి జడ్పీ పాఠశాలలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి అండర్-17 బాలుర యోగా పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అనిల్, వెంకటేష్ ఉత్తమ ప్రతిభ కనబరచి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. త్వరలో పశ్చిమగోదావరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలలో వీరిరువురు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, పీఈటీ కాకుమాను రాజేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కొనసాగుతున్న టీడీపీ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-అమరావతి : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అమరావతి గ్రామంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో సోమవారం పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నా సాంబశివరెడ్డి ప్రసంగించారు. అనంతరం అమరావతిలోని పార్టీ నాయకులు గోకుల వెంకటేశ్వర్లు మృతి చెందడంతో శ్రీధర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహుజన సిద్ధాంత కర్త కాన్షిరాం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కమిటీ కాన్షిరాం వర్ధంతి సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేరుపోగు నవీన్ బాబు మాట్లాడుతూ బహుజన సమాజమే నా కుటుంబం అని, అంబేద్కర్ చేపట్టిన మహోన్నత ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడమే నా జీవిత లక్ష్యమన్నారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మహిళ కుమారి మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షిరాంకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కుక్కమళ్ల దేవానంద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తల్లతోటి కోటేశ్వరరావు, ట్రెజర్ స్టాన్లీ, టౌన్ అధ్యక్షులు కుక్కమాళ్ల అంబేద్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిలెళ్ళ పాల్ రాజు, వేల్పూరి ఏడుకొండలు, చంద్రపాటి ఇస్సాకు, దావీదు, జెట్టి శేఖర్, చిలకా క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ అందజేత

విశాలాంధ్ర-అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు సోమవారం సమితి అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త పులిపాటి వెంకట పవన్ కుమార్ ఎల్ఈడీ టీవీని పాఠశాలకు బహుకరించారు. పాఠశాల ఇతర సభ్యులు, ఆచార్యులు విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సభ్యులు పారేపల్లి రాధాకృష్ణ, చన్నా నర్సింహారావు, ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కర్పూరీ ఠాకూర్ శత జయంతి ఉత్సవ సభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బీహార్ మాజీ ముఖ్యమంత్రి, జననాయక్ కర్పూరి ఠాకూర్ శతం జయంతి ఉత్సవం నవసమాజ్ చారిటబుల్ సొసైటీ కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైన్‌డీలర్స్ అసోసియేసన్ హాలు నందు ఘనంగా జరిగింది. నవసమాజ్ చారిటబుల్ సొసైటీ జాతీయ సెక్రటరీ జనరల్ ముద్దపాటి సూర్యనారాయణ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కర్పూరీ ఠాకూర్ బీహార్ రాష్ట్రానికి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయములు చేసి బీహార్ రాష్ట్రంలో పూర్తి మద్యపాన నిషేదాన్ని అమలు పర్చారనియు, బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించారని, వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పారని శ్లాఘించారు. సభ నిర్వాహకులుగా పీవీ రమణయ్య మాట్లాడుతూ కర్పూర్ ఠాకూర్ ముఖ్యమంత్రిగా జనరంజకంగా పరిపాలించారని కొనియాడారు. ముందుగా రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేశారు. సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గుంటుపల్లి ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ పాలకులను ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఆర్ఎస్ లక్ష్మన్ కుమార్ ఠాకూర్ ప్రసంగిస్తూ పేదల బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సవితా పీఠం మహాసంస్థాన్ స్వామీజీ సవితానందనాథ్, విశిష్ట అతిథులు మోదుగుల పాపిరెడ్డి, సోషలిస్టు నాయకులు గోపాల్ సింగ్, పి.దామోదర్ రెడ్డి, బహుజన నాయకులు వీజీఆర్ నారగోని, ఆకురాతి మురళీ కృష్ణ, వుగ్గం సాంబశివరావు, చొల్లంగి వేణుగోపాల్ తదితరులు ప్రసంగించారు. పర్యవేక్షులుగా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు బాల తాద, కె.దేవప్రసాదరావు, జి.వీరాస్వామి, ఇంటూరి సాయి వ్యవహరించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యమైన ఆహారం

విశాలాంధ్ర-పర్చూరు: ప్రకృతి వ్యవసాయంతో పోషక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని పర్చూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ సిహెచ్ అప్పారావు తెలి పారు. మండలంలోని నూతలపాడుకు చెందిన రాఘవయ్య పొలంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ ఏటీఎం మాదిరిపై అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పొలంలో ప్రతి నాలుగు అడుగులకు ఒక అడుగు కాలువ, మూడు అడుగులు బోదేలు చేసుకొని ఆకుకూరలు, దుంపజాతి, తీగజాతి, కూరగాయలు, పండ్ల మొక్కలు వేయాలని తెలిపారు. రైతులకు సంవత్సర కాల మొత్తం పంట ఉత్పతుత్తలు 30 రోజుల నుండి రైతులకు ఆదాయం వచ్చేవిధంగా మాదిరిని తయారు చేశామని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆదాయ వనరులను సాధించ వచ్చునని అప్పారావు తెలిపారు. వీరివెంట శ్రీను, పద్మజ, లలితమ్మ, ఐసీఆర్పీ, రైతులు ఉన్నారు.

పంచాయతీకి గడ్డి కత్తిరించే మిషన్ అందజేత

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో మండలంలోని నూతలపాడు పంచాయతీకి సోమవారం గడ్డి, కలుపు, నాచు కత్తిరించే మిషను కార్యదర్శి హరిప్రసాద్‌కు అందించారు. పంచాయతీ అధికారులు రోటరీ ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు రాజగోపాలరెడ్డి, పాబోలు వెంకన్న, ఉపసర్పంచ్ వణుకూరి బ్రహ్మారెడ్డి ఉన్నారు.

చంద్రబాబు అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

విశాలాంధ్ర-అద్దంకి; చంద్రబాబు అరెస్ట్ ప్రజా స్వామ్యానికి మాయని మచ్చని, వైసీపీకి అనుబంధంగా సీఐడి, పోలీసులు పనిచేయడం దారుణమని తెలుగుదేశంపార్టీ నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ అద్దంకి పట్టణంలో తెదేపా నేతలు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారానికి 27వ రోజుకు చేరాయి. ఆదివారం బల్లికురవ మండల తెలుగుదేశం పార్టీ, జనసేన ఆధ్వర్యంలో నేతలు దీక్షలలో కూర్చున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఏపీలో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి చీకటి రోజులు మొదలయ్యాయని గుర్తు చేశారు. చంద్రబాబు అవినీతి చేసినట్లు ఆధారాలు చూపమంటే నేటికీ చూపకపోవడం వైకాపా ప్రభుత్వ కుట్రేనని నేతలు తెలిపారు.

మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-అద్దంకి ; రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మీనారాయణ అమ్మమ్మ వల్లమూడి చిన ఆదెమ్మ జ్ఞాపకార్థం ఆదివారం అద్దంకిలో 36 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ,కార్యదర్శి చప్పిడి వీరయ్య,దేవపాలన,సందిరెడ్డి శ్రీనివాసరావు,జాగర్లమూడి శివకుమారి,నర్రా శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాబు అక్రమ కేసులపై టీడీపీ నేతల జలదీక్ష

విశాలాంధ్ర-అద్దంకి; తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ ఆదివారం పట్టణ తెదేపా ఆధ్వర్యంలో నేతలు గుండ్లకమ్మ నదిలో జలదీక్ష చేపట్టారు.వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

వీధి కుక్కలు కరిచి పశువులు మృతి

కొల్లూరు : వీది కుక్కలు కరవడంతో రెండు పశువులు మృత్యువాత పడిన సంఘటన కొల్లూరు మండలపరిధిలోని కిష్కిందపాలెంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు.. పులివర్తి కృపానందం, పోలిమట్ల ఏబులకు చెందిన రెండు పశువులను గతంలో గ్రామంలోని పిచ్చి కుక్కలు కరిచాయి. అయితే అప్పట్లో కుక్కలు కరిచిన విషయాన్ని గమనించని యజమానులు పశువులకు ఎటువంటి చికిత్స అందించలేదు. సోమవారం రెండు పశువులు ఉన్న పళంగా వింతగా ప్రవర్తిస్తుండటంతో గమనించిన యజమానులు వాటికి వైద్య సేవలు అందించేందుకు గోపాలమిత్రాకు కబురందించారు. వాటిలో ఓ పశువును పరిశీలించిన గోపాలమిత్రా కుక్క కాటుకు గురైందని గుర్తించి వైద్యం అందించేలోపే మృతి చెందింది. అదే తరహాలో ఏబుకు చెందిన పశువు సైతం మరణించడంతో సుమారు రూ. 75 వేల వరకు నష్టం వాటిల్లిందని పశువుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అధికమైన వీది శునకాలను నిర్మూలించాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - యద్దనపూడి : మండల పరిధిలోని గన్నవరం గ్రామ సచివాలయ పరిధిలోని జడ్పీ హైస్కూల్ ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నవరం గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించే పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, ప్రతి ఒక్కరి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జరుగుతుందని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. తొలుత సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్ రావు, ఎంఈఓ 2 చెరుకూరి గోపి, సెక్రటరీ ప్రభాకర్ రావు,మండల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల : అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. సోమవారం చీరాల ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని వాడరేవు గ్రామ పంచాయతీలో చిన్నబరపా,పెద్దబరపాలోని భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకార కార్మికులు గత 30 సంవత్సరాల నుండి అక్కడ వాడరేవు ప్రాంతంలో నివసిస్తున్నారని వీరంతా నిరుపేదలైన బీసీలని అన్నారు. ఎందరో నాయకులు, అధికారాలు గ్రామంలో పర్యటించినప్పటికి సొంత ఇల్లు లేక, స్థలాలు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వీరిని ఎవరు పట్టించుకోలేదని ఇప్పటికైన అధికారులు స్పందించి వారికి స్థలాలు మంజూరు చేయాలని అన్నారు. కార్మికులకు ఏ ఇబ్బంది కలిగిన ఏఐటీయూసీ అండగా ఉంటుందని, ఇళ్లు లేని పేదలు సమస్యను ఏఐటీయూసీ దృష్టికి తీసుకురాగా చీరాల ఏఐటీయూసీ స్పందించి అర్హులైన పేదలందరికి నివేశన స్థలాలు ఇవ్వాలని ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. అనంతరం తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తహసీల్దార్ స్పందిస్తూ ఏఐటీయూసీ ఇచ్చిన 62 అప్లికేషన్లు పరిశీలించి అర్హులైన పేదలందరికి తగు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చీరాల నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబురావు, కార్యదర్శి బాసి పైడయ్య, సిపిఐ చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, పొదిలి శ్రీమన్నారాయణ, దుర్గాప్రసాదు, గిరి, కెపి పాల్, భవన నిర్మాణ సంఘ బాధ్యులు సిహెచ్ ప్రకాష్, సూరాడ శాంతి, నాగ లక్ష్మి, పిక్కిదుర్గ, ఓసిపల్లి రూతమ్మ, సిరిపల్లి జయమణి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వం : మాజీమంత్రి

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద బాబు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమవారం మండలంలోని చదలవాడ గ్రామంలో జరిగిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై కూడా ప్రజలు చర్చించుకునేటువంటి దౌర్భాగ్య పరిస్థితులు రాష్ట్రంలో చోటుచేసుకున్నాయన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు అపారమైన గౌరవం ఉందంటూ కానీ జరుగుతున్న పరిణామాలు ప్రజలను ఆలోచింపచేస్తున్నాయన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు న్యాయ వ్యవస్థపై సోషల్ మీడియాలో తమకు ఇష్టం వచ్చినట్లు కించిపరిచారాన్ని గుర్తు చేశారు.చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షపూరిత కేసు లేనని నేటి వరకు ఎటువంటి ఆధారాలు చూడకపోయినా బెయిల్ విషయంలో కూడా చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలు నేడు చర్చించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యమైన ఏనాటికైనా న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు బయటకు వచ్చేంతవరకు పోరుబాట ఆగదని అదే విధంగా రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా టిడిపితో కలిసి వెళ్లేందుకు ముందుకు రావటం శుభపరిణామమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, అన్నాబత్తిని జయలక్ష్మి , అమ్మిశెట్టి కిషోర్, బొల్లిముంత కోటేశ్వరరావు ,దండే సుబ్బారావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఊస రాజేష్, జిల్లా పార్టీ కార్యదర్శి సోమరౌతూ అనురాధ చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకు శ్రీనివాసరావు, ధర్మేంద్ర, దాది సీతారామయ్య గోపాల సుబ్బారావు, వివిఎస్‌కే ప్రసాద్, శివారెడ్డి, ఎల్లారెడ్డి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదిదారులు సమస్యలను కూలంకషంగా విని అర్జీలను పరిశీలించి నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. వరకట్నం వేదింపులు, కుటుంబ సమస్యలు, భూవివాదాలు, జాబ్ ఇప్పిస్తామని చేసిన మోసాల గురించి, ఆర్థికపరమైన లావాదేవీల సమస్యలు ఇతర సమస్యలతో మొత్తం 62 మంది అర్జీదారులు స్పందన కార్యక్రమంల జిల్లా ఎస్పీ విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు.

నిబంధనలు సక్రమంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - చీరాల : బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను అధికారులు సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు.బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం చీరాల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రజల జీవితాలను కాపాడేందుకు పర్యావరణం పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 264 ఆసుపత్రులు నడుస్తున్నాయని,ముఖ్యంగా బయో మెడికల్ వ్యర్థాలను సాంకేతిక పద్ధతిలో తొలగించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం 40 ఆసుపత్రులకు అనుమతి లేకపోవడంపై ఆరా తీసి,ఆసుపత్రుల నిర్వహణ సరిగా కాలేకపోతే తక్షణమే నోటీసు ఇవ్వాలని,తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. 50 పడకల ఆసుపత్రులు జిల్లాలో 10 ఉండగా వాటి నుంచి అధిక స్థాయిలో వ్యర్థాలు వచ్చే అవకాశం ఉందని,అనుమతులు లేని ఆసుపత్రులను పరిశీలించడానికి సబ్ కమిటీలు నియమించాలని ఆదేశించారు.పర్యావరణాన్ని పరిరక్షించడానికి కాలుష్య నియంత్రణపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,పట్టణాలలోని ఆసుపత్రుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఆసుపత్రుల నుంచి వ్యర్థాల తొలగింపుపై అధికారులు సాంకేతిక పరమైన యాజమాన్య పద్ధతులను ఆలంబించాలని, ఆస్పత్రులలో చెత్త తొలగింపు పన్నులు వేయాలన్నారు. బయో మెడికల్ అవసరతను గుర్తించాలని,సిబిఎండబ్ల్యుటి పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీలకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ జి రాఘవరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు

విశాలాంధ్ర -రేపల్లె : ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైసీపీ పేటేరు గ్రామ ఇంచార్జి కనపర్తి రవికిరణ్ తెలిపారు. మండల పరిధిలోని పేటేరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ప్రభుత్వం వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. నిరుపేదల ఆరోగ్య సమస్యల పట్ల ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థ తీసుకువచ్చి పేదలకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు ఉచితంగా మందులు పంపిణీ చెయ్యటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వైద్య పరీక్షలలో ఏవైనా ప్రత్యేక అనారోగ్య సమస్యలు ఉంటే అలాంటి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని చెప్పారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.ఆరోగ్యకరమైన సమసమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ,స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి వైస్ సర్పంచులు వార్డ్ నెంబర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకోకపోతే సహించం



విశాలాంధ్ర - బాపట్ల : నోరు ఉంది కదా ఏదైనా మాట్లాడోచ్చు అధికారం మనదే కదా ఏదీ మాట్లాడిన చెల్లుతుంది అని మా నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని నాలుకలు తెగ కొస్తారని టీడీపీ ఇంచార్జి వేగేశన నరేంద్రవర్మ ఘాటుగా విమర్శించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ శాసనమండలి చీఫ్ విఫ్ బాపట్ల జరిగిన వైసీపీ సభలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి డబ్బులు బాపట్లకు వచ్చాయని బాపట్ల నుంచి ఇతర దేశాలకు వెళ్లాయని చెపుతున్నాడని అసలు నీవు ఎక్కడ నుంచి ఈ స్థాయికి వచ్చావో నీకైనా అర్థం అవుతుందా అని ప్రశ్నించారు. టీడీపీ పార్టీలో అన్నీ హోదాలు అనుభవించి ఇప్పుడు వైసీపీలో చేరి రాజకీయ జీవితాన్ని ఇచ్చిన చంద్రబాబును విమర్శించటం సిగ్గుచేటన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ డబ్బులు బాపట్లకు వచ్చాయని చెపుతున్నట్లు మీ దగ్గర ఏమైనా ఆధారాలు మీ దగ్గర ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇసుక మాఫియాలో కొన్ని వందల కోట్లు సంపాదించాడని ఆరోపించారు. అదేవిధంగా రోడ్ విస్తరణలో భాగంగా భవన యజమానులకు బాండ్‌లు సకాలంలో ఇవ్వకుండా వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. భవన యజమానులు ఎవరైనా ప్రశ్నిస్తే వారి స్థలంలో రోడ్ వంకరలు వేసి డ్రైనేజిని అస్తవ్యస్థం చేసి డ్రైనేజీ వ్యవస్థను భ్రష్టు పట్టించలేదా మీ అధికార దురంహాకారంతో బాపట్లలో అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో మీరు ఏమేమి తప్పులు చేసారో నా దగ్గర పూర్తి అధారాలు ఉన్నాయి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సలగల రాజశేఖర్, తానికొండ దయాబాబు,మందపాటి ఆంద్రేయ, తాతా జయప్రకాష్‌నారాయణ, ఏపూరి భూపతిరావు, పల్లం జీవన్, గొలపల శ్రీనివాసరావు, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీఓపెన్ స్పందన అర్జీల విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల్లో రీఓపెన్ అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ ,సి.పి.ఓ భరత్ కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మధన్ మోహన్ శెట్టి ,ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ ,జిల్లా రవాణా శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి,మత్స్య శాఖ జె.డి సురేష్,పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ విల్లేమ్స్, డి.ఎం శ్రీలక్ష్మీ,బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ , తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు సంక్షేమ పథకాలు అందించండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆధార్,రేషన్ కార్డులు లేక యానాదులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ స్పందనలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ చీరాల మండలం స్వర్ణ రోడ్‌లోని రోశయ్య బ్రిడ్జి ప్రక్క,కాలువ కట్ట మీద గుడిసెలు వేసుకుని 36 కుటుంబాల వారు జీవిస్తున్నారాన్నారు.వీరికి కనీస అవసరాలు కరెంట్, రోడ్లు ,మంచి నీటి వసతులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోటం లేదని ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష,యానాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించాన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరు బాబురావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి తుపాకుల అనీల్ ,జిల్లా ఉపాధ్యక్షులు గున్నం దుర్గారావు , తీరువుళ్ళ శ్రీను ,నక్క నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని చంద్రునికి 30 రోజులుగా సంకెళ్లు..?

విశాలాంధ్ర -రేపల్లె : మచ్చలేని చంద్రునికి 30 రోజులుగా సంకెళ్ళు పడ్డాయని తెలుగు మహిళా జిల్లా అధికార ప్రతినిధి యలవర్తి లక్ష్మీ ఆవేదన వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే దీక్షలు 26 వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ కూల్చి వేతలతో పాలన ప్రారంభించి జగన్ మోహన్ రెడ్డి, అభివృద్ధిని చెయ్యలేక, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూన్నాడని మండిపడ్డారు. ఓటమి భయంతో రాజకీయ కక్ష సాధింపుకులకు పాల్పడుతూ పైచాచిక ఆనందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి జగన్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితం 14 సంవత్సరాల ముఖ్యమంత్రి గా చేసిన బాబును అక్రమ కేసుల్లో ఇరికించటం దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఏ నేరం చెయ్యక పోయినా జైలుకు పంపారని దుయ్యబట్టారు. టీడీపీ జిల్లా యువత నాయకులు కమతం శివ మాట్లాడుతూ చంద్రబాబును తప్పుడు కేసులో అరెస్టు చేశారనే విషయం సామాన్య ప్రజలకు సైతం అర్థం అయిందని చెప్పారు. భావితరాల భవిష్యత్తే ఆశయంగా నిరంతరం శ్రమించిన మచ్చలేని చంద్రబాబు నాయుడుపై స్కిల్ కేసులు పెట్టడం అభివృద్ధిని, యువత భవిషత్ ను అడ్డుకోవటమే అన్నారు. అనంతరం సేవ్ ఏపీ, బై బై వైసీపీ, బాబుతోనే భావిషత్ గ్యారెంటీ, సైకో పోవాలి సైకిల్ రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీక్షలో పాల్గొన్న వారు తిరుపతమ్మ, యామిని నరసింహ, పంతాని సాయి, రేపల్లె సురేష్, చిరంజీవి సజ్జ సాయి ప్రసాద్, నాయకులు అనగాని శివ ప్రసాద్, లీగల్ సెల్ నాయకులు వై.ధర్మ తేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, టి. మల్లిఖార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టుకు పీకేఆర్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కర్లపాలెం : ఉమ్మడి గుంటూరు ఎస్‌జీఎఫ్ స్కూల్ ఫెడరేషన్ అండర్-19కు కర్లపాలెం పీకేఆర్ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల పీడీ పిట్ల వెంకటతిరుపతి రెడ్డి తెలిపారు. ఈ నెల 6వ తేదీన చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్- 19 ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకు కళాశాల విద్యార్థి పి.మణికంఠరెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. పచ్చిమ గోదావరి జిల్లాలో జరిగే పోటీల్లో మణికంఠరెడ్డి పాల్గొన్నారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కూచినపూడి పీహెచ్‌సీ సూపర్వైజర్ మురళి తెలిపారు. మండలంలోని బొర్రావారి పాలెం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు.అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన అన్ని రకాల చర్యలు వైద్యులు తీసుకుంటానని చెప్పారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరాల్లో ఆరోగ్యానికి సంభందించిన వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తారని, శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన చికిత్స అందించేందుకు పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 456 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఈహోపీఆర్డి సునీత, వైద్యులు డా.నాగార్జున, డా.సాయి దీప్తి, డా.ఫణీంద్ర, డాక్టర్ యసోవర్ధన్‌లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - నిజాం పట్నం : ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ వసంతం వీర రాఘవయ్య అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కోమరవోలులోని అబద్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు ప్రథమ చికిత్స విధానాలపై ట్రైనర్ ఎస్.రత్నశేఖర్ శిక్షణ ఇచ్చారు.అనంతరం వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ ప్రథమ చికిత్స చేసే సమయంలో వ్యక్తిగత భద్రత పాటిస్తూ చికిత్స చేయాలన్నారు.ప్రమాదాలు జరిగిన సందర్భాలలో ప్రథమ చికిత్స చెయ్యని కారణంగా ప్రాణాపాయం సంభవిస్తుంటుందన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యశాలకు చేరుకునేలోపు ప్రథమ చికిత్స చేయడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కే.గౌరీ శంకర్, మెంబెర్స్ డిఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. మండలంలోని ఈపురుపాలెం సచివాలయం- 2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే నేతాజీ, బిట్రా శ్రీను, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ర మురళీ, మస్తాన్, బందారు జ్వాల, వెంకటేశ్వరమ్మ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో నిరసనలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉరితాళ్లతో తెదేపా శ్రేణులు వినూత్నంగా నిరసనను చీరాల టీడీపీ ఇంఛార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని తెదేపా కార్యాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు 27వ రోజు రిలే నిరాహారదీక్షలు చేశారు. తెదేపా శ్రేణులు, పెద్దయెత్తున తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తూ నియోజకవర్గంలోని అక్కాయ పాలెం పంచాయతీ మాచర్ల మోహన్ రావు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పశువులు మృతి

విశాలాంధ్ర -రేపల్లె : అగ్నిప్రమాదం సంభవించి పశువులు మృతి చెందిన సంఘటన మండలంలోని మైనేనివారి పాలెంలో జరిగింది. సేకరించి వివరాల ప్రకారం చాట్రాగడ్డ పంచాయతీ పరిధిలోని మైనేనివారిపాలెంలో రైతు తనకున్న పశువులకు దోమలు కుట్టకుండా ఉండేందుకు ఆదివారం సాయంత్రం పొగ వేశాడు. ప్రతిరోజు పొగ వేసే విధంగా ఆదివారం రాత్రి కూడా గడ్డి వెలిగించి పడుకున్నారు. గడ్డి క్రమంగా కాలుతూ పెద్ద మంటలు చెలరేగి పశువుల సావిడికి వ్యాపించాయి. అయితే రైతు నిద్రలో ఉండడంతో పాకలో కట్టివేసిన మూడు చూడు గేదలు నాలుగు గొర్రెలు, కోళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాద ధాటికి కట్టి వేసిన పశువులు కాలిపోయి అలాగే చనిపోయాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. పశువులకు ఉన్న ఇన్సూరెన్స్ ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

రేకుల షెడ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల ఏబిఎమ్ఎస్ కాంపౌండ్‌లోని స్కూల్ ముందు నిర్మించిన రేకుల షెడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాపట్ల ఎ.బి.యం ఆస్తుల పరిరక్షకుడు దుడ్డు జాన్ ప్రసన్నబాబురావు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న బాబురావు మాట్లాడుతూ షెడ్ ధ్వంసం చేయటానికి ప్రధాన సూత్రధారులుగా వేమవరపు విజయ్, సాధుహర్బర్ట్, క్రిస్టఫర్, మరియదాసు, దానియేలు, సాగర్, ఇస్సాకు, ప్రేమ్ చందులు అని ఆరోపించారు. ఏ.బి.యం చర్చ్ కేవలం ప్యాడిసిన్‌పేట వాళ్లకి మాత్రమే చెందినది కాదని బాపట్లలో ఉన్న ప్రతి క్రైస్తవుడుకు చెందినదనే విషయాన్ని గమనించాలన్నారు.సిబిజెడ్ చర్చికి సంబంధించిన లెక్కలు విషయాలు,చందాల విషయాలలో ప్రత్యక్షంగా మాట్లాడతామన్నారు. గత రాత్రి సిబిజెడ్ చర్చికి సంబంధించిన కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా ఎబియం హైస్కూల్‌లోకి ప్రవేశించి నూతనంగా నిర్మించుకుంటున్న షాపులను ధ్వంసం చేశారన్నారు.సిబిజెడ్ చర్చిలోని కొందరు ఓ కమిటీ ఏర్పాటు చేసుకుని హైస్కూల్‌పై కన్నేసి ఆస్తులను ధ్వంసం చేయాలని చూడటం హేయమైన చర్య అన్నారు. దాదాపు వంద సంవత్సరాల చరిత్ర కలిగిన హైస్కూల్ అని సిబిజెడ్ చర్చిలో నుండి విద్యుత్ తీసుకొని కటింగ్ మిషన్స్‌తో షాపులను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డు వరప్రసాద్, శీలం రోజన్ బాబు, రమేష్, దోనేపూడి రవి పాల్గొన్నారు.